తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 198
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
గురువారం 29-02-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories
Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009



తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా సచివాలయంలో ఇవ్వాళ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.



2లో

## అవుటర్ రింగ్ రోడ్డు
# టోల్ టెండర్లపై విచారణ

- అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని సీఎం ఆదేశాలు
- హుస్సేన్ సాగర్ చుట్టూ దుబాయ్ మోడల్ టూరిజం స్పాట్
- రీజనల్ రింగ్ రోడ్డు వరకు హెచ్ఎండీఏ పరిధి విస్తరణకు నిర్ణయం
- హెచ్ఎండీఏ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక అధికారులు, కట్టుదిట్టమైన చర్యలు
- లే అవుట్లలోని ప్రభుత్వ స్థలాల్లో ఆదర్శ పాఠశాలలు

అవుటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన భారీ ఆదాయానికి గండి పడేలా తక్కువ రేటుకు టెండర్లు కట్టబెట్టిన తీరుపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస రేట్ నిర్ణయించకుండా టెండర్లు ఎలా పిలిచారని హెచ్ఎండీఏ అధికారులను ప్రశ్నించారు. అందులో ఎవరెవరి ప్రమేయముంది.. ఏయే సంస్థలున్నాయి.. ఎవరెవరు బాధ్యులెవరో అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ టెండర్లలో జరిగిన అవకతవకలు, అనుసరించిన విధానాలు, ఫైళ్లు కదిలిన తీరుపై పూర్తి వివరాలను సమర్పించాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ అమ్రాపాలీ కి బాధ్యతలు అప్పగించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఫైళ్లు ఏవైనా మిస్సయినట్లు గుర్తిస్తే.. వెంటనే సంబంధిత అధికారులు, బాధ్యులైన ఉద్యోగులపై వ్యక్తిగతంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ నుంచి పూర్తి నివేదిక అందిన తర్వాత కేబినేట్లో చర్చించి ఈ టెండర్ల వ్యవహారాన్ని సీబీఐ లేదా అదే స్థాయి మరో దర్యాప్తు సంస్థకు అప్పగిస్తామని సీఎం చెప్పారు.




## అక్రమ మైనింగ్ కేసులో..
# సీబీఐ సమన్లు

**జయభేరి, లక్నో ఫిబ్రవరి 28:**

ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) బుధవారం సమన్లు జారీ చేసింది. అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించిన విచారణ కోసం ఫిబ్రవరి 29న తమ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించింది. అఖిలేష్ యాదవ్ను ఈ కేసులో సాక్షిగా సీబీఐ గురువారం ప్రశ్నించనున్నది.కాగా, ఉత్తరప్రదేశ్లోని ఏడు జిల్లాలైన షామ్లీ, కౌశాంబి, ఫతేపూర్, డియోరియా, సహరాన్పూర్, హమీర్పూర్, సిద్ధార్థనగర్లో అక్రమ మైనింగ్ కేసులు నమోదయ్యాయి. 20122016 మధ్య ప్రభుత్వ అధికారులు నియమాలు, నిబంధనలను ఉల్లంఘించి మైనింగ్ సైట్లను కొందరికి అక్రమంగా కేటాయించినట్లు సీబీఐ ఆరోపించింది. ఎన్జీటీ ఆదేశాలను ఉల్లంఘించి మైనింగ్ హక్కులు ఇచ్చినట్లు అభియోగాలు మోపింది. 2012 2013 జూన్ మధ్య మైనింగ్ శాఖ నిర్వహించిన అఖిలేష్ యాదవ్ను సాక్షిగా విచారణకు రావాలంటూ సీబీఐ సమన్లు జారీ చేసింది.

# గులాబీ వర్సెస్ కాంగ్రెస్
- కాళేశ్వరం మంటలు




**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:**

మార్చి 1 నుంచి 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి బీఆర్ఎస్ పిలుపునిచ్చింది, మేడిగడ్డకు తాము కూడా వెళ్తామని కేసీఆర్ నల్లగొండ సభలో ప్రకటించారు. ఆయన మాటలకు తగ్గట్లుగా కేసీఆర్ షెడ్యూల్ రూపొందించారు. తెలంగాణ ఎన్నికలు వాతావరణం మంచి వేడి మీద ఉన్న సమయంలో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయింది. ఆ విషయాన్ని పెద్దగా హైలెట్ కాకుండా బీఆర్ఎస్ జాగ్రత్త పడింది. కానీ తర్వాత కృష్ణా జలాల అంశాన్ని బీఆర్ఎస్ అందుకోవడంతో కౌంటర్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ మేడిగడ్డను అందుకుంది. మీడియాను.. ఎమ్మెల్యేలను మేడిగడ్డకు తీసుకు వెళ్లి పగుళ్లను చూపించింది. నివేదిక ప్రకారం ఇప్పుడు రిపేర్ల చేయడం సాధ్యం కాదని.. ఆ పిల్లర్లు తొలగించి కొత్తగా నిర్మంచాల్సిందేనని నిపుణలు చెబుతున్నారు. అలాగే మరో రెండు బ్యారేజీల్లోనూ సమస్యలు ఉన్నాయని నివేదికలు వచ్చాయి. ఈ విషయంలో

..మిగతాది 2 లో




## ఇక అన్నింటికి
# రేషన్ కార్డే

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:**

తెలంగాణలో పథకాల జాతర మొదలవబోతోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతోపాటు మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో గ్యారంటీలను నమ్మిన ప్రజలు కాంగ్రెస్ను గెలిపించారు. సీఎంగా రేవంత్రెడ్డి ప్రమాణం చేశారు. కొత్త ప్రభుత్వం కొలువు దీరిని

..మిగతాది 2 లో




# నేను రాజీనామా చేయలేదు

**జయభేరి, సిమ్లా, ఫిబ్రవరి 28**

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు రాజీనామా చేసినట్టు మీడియాలో వస్తున్న వార్తలపై సుఖ్వీందర్ సింగ్ సుఖు క్లారిటీ ఇచ్చారు. తాను రాజీనామా చేయలేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం బలపరీక్షలో నెగ్గుతుందని వెల్లడించారు. తాను ఒక యోధుడినని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా ఐదేళ్ల పాటు పరిపాలన కొనసాగిస్తుందని తేల్చి చెప్పారు. "నేను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని కొన్ని మీడియా సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. ఈ విషయంలో క్లారిటీ ఇస్తున్నాను. నేను

..మిగతాది 2 లో

## తెలంగాణకు
# మోడీ



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 28**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు రాబోతున్నారు. లోక్ సభ ఎన్నికలకు ముందు మోదీ వస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. మోదీ మార్చి 4వ తేదీన.. అదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. మార్చి 5న సంగారెడ్డి జిల్లాల్లో

..మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## టోల్ టెండర్లపై విచారణ

అవుటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన భారీ ఆదాయానికి గండి పడేలా తక్కువ రేటుకు టెండర్లు కట్టబెట్టిన తీరుపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస రేట్ నిర్ణయించకుండా టెండర్లు ఎలా పిలిచారని హెచ్ఎండీఏ అధికారులను ప్రశ్నించారు. అందులో ఎవరెవరి ప్రమేయముంది.. ఏయే సంస్థలున్నాయి.. ఎవరెవరు బాధ్యులెవరో అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ టెండర్లలో జరిగిన అవకతవకలు, అనుసరించిన విధానాలు, ఫైళ్లు కదిలిన తీరుపై పూర్తి వివరాలను సమర్పించాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ అమ్రా పాలీ కి బాధ్యతలు అప్పగించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఫైళ్లు ఏవైనా మిస్సయినట్లు గుర్తిస్తే.. వెంటనే సంబంధిత అధికారులు, బాధ్యులైన ఉద్యోగులపై వ్యక్తిగతంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ నుంచి పూర్తి నివేదిక అందిన తర్వాత కేబినేట్లో చర్చించి ఈ టెండర్ల వ్యవహారాన్ని సీబీఐ లేదా అదే స్థాయి మరో దర్యాప్తు సంస్థకు అప్పగిస్తామని సీఎం చెప్పారు. ఈరోజు సచివాలయంలో హెచ్ఎండీఏ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. టెండర్లకు ముందు ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రతి నెలా గరిష్ఠంగా టోల్ వసూళ్లతో ఏడాదికి రూ.600 కోట్ల ఆదాయం వచ్చేదని అధికారులు సీఎం వివరించారు. అలాంటప్పుడు 30 ఏండ్లకు రూ.18 వేల కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేదని కేవలం రూ.7,380 కోట్లకు ఐఆర్ బీ కంపెనీకి ఎలా అప్పగించారని ముఖ్యమంత్రి ఆరా తీశారు. హెచ్ఎండీఏ అనుసరించిన టెండర్ విధానంతోనే ప్రభుత్వం రూ.15 వేల కోట్లకుపైగా నష్టపోయిందని సమావేశంలో ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. హెచ్ఎండీఏ రెండు కంపెనీలతో డీపీఆర్ తయారు చేయించటం, ప్రభుత్వ ఆదాయానికి నష్టం తెచ్చే డీపీఆర్ ను ఎంచుకుందని చర్చకు వచ్చింది. అందుకే ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ చేయిస్తేనే, నిజాలు బయటకు వస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు. టెండర్ దక్కించుకున్న కంపెనీ ప్రభుత్వంతో చేసుకున్న కాంట్రాక్టు అగ్రిమెంట్ ను చూపించి 49 శాతం వాటాను విదేశీ కంపెనీలకు అప్పగించిందని, విదేశీ కంపెనీతో ఆ సంస్థ చేసుకున్న లావాదేవీలపై కూడా దర్యాప్తు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల వైపు ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్ గా తీసుకుని హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. క్రమంగా రీజనల్ రింగ్ రోడ్డు వరకు హెచ్ఎండీఏ పరిధిని విస్తరించాలని సూచించారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డుకు అనుసంధానం ఉండేలా రేడియల్ రోడ్లు నిర్మించాలని చెప్పారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన సిటీతో పాటు కొత్తగా విస్తరిస్తున్న చుట్టుపక్కల మున్సిపాలిటీల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. మాస్టర్ ప్లాన్2050కి అనుగుణంగా ప్రత్యేక కన్సల్టెన్సీతో సిటీ అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ ను రూపొందించాలని సీఎం సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న చెర్వులు, కుంటలను పరిరక్షించాలని, మరోవైపు ల్యాండ్ పూలింగ్ను వేగవంతం చేయాలని సీఎం చెప్పారు. అవసరమైతే ల్యాండ్ పూలింగ్, అక్కడి స్థలాల అభివృద్ధి విషయంలో జిల్లా కలెక్టర్ల సహకారం తీసుకోవాలని, సమన్వయంతో పని చేయాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో దాదాపు 8,374 ఎకరాల ల్యాండ్ పార్శిళ్లు ఉన్నాయి. వీటిలో 2031 పార్శిళ్లు వివిధ స్థాయిల్లో కోర్టు కేసుల్లో ఉన్నాయి. హెచ్ఎండీఏ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, డిజిటల్, జీపీఎస్ విధానాలతో ఎక్కడ ఎంత స్థలముందో మ్యాపింగ్ చేయాలని సీఎం సూచించారు. తమ పరిధిలో ఉన్న స్థలాలతో హెచ్ఎండీఏ ఆదాయం పెంచుకునే చర్యలు చేపట్టాలని చెప్పారు. అడ్వర్టయిజ్మెంట్ల ద్వారా వచ్చే ప్రకటనల ఆదాయంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ పార్శిల్స్, చెర్వులు, కుంటలు ఆక్రమణకు గురవకుండా చూసేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని సమావేశంలో చర్చ జరిగింది. డీఐజీ స్థాయిలో ఒక ఐపీఎస్ అధికారిని నియమించాలని, ఇద్దరు ఎస్పీ ర్యాంకు అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు.

## ఇక అన్నింటికి రేషన్ కార్డే

రెండు రోజులకే న రెండు గ్యారంటీల అమలు ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్లుగా అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచారు. ఈ క్రమంలో మిగతా హామీలు కూడా వేగంగా అమలు చేస్తారని అంతా భావించారు. గ్యారంటీల అమలుకు ప్రభుత్వం అభయహస్తం పేరిట దరఖాస్తులు స్వీకరించింది. ఏయే పథకాలకు అర్హులు, ఏయే పథకాలు కావాలో దరఖాస్తు పెట్టుకోవాలని వారం రోజుల సమయం ఇచ్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ స్పందన వచ్చింది. 1.20 కోట్ల వరకు దరఖాస్తులు వచ్చాయి. పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, రూ.500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గృహలక్ష్మి, తదితర పథకాలకు దరఖాస్తులు వచ్చాయిఇక అభయహస్తం దరఖాస్తుల నుంచే రేవంత్ ప్రభుత్వం రేషన్ కార్డు తప్పని సరి చేసింది. అయితే దీనిపై వ్యతిరేకత వచ్చింది. రేషన్ కార్డు తప్పనిసరి అయితే మొదట రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో రేషన్కార్డు లేనివారు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. రేషన్ కారుడ్లు కావాల్సిన వారు దరఖాస్తుపై రేషన్ కార్డు కావాలని పేర్కొనాలని సూచించింది. దరఖాస్తులు స్వీకరించి నెల దాటినా పథకాల అమలు ప్రారంభించకపోవడంతో ప్రతిపక్షాలు నిలదీయడం ప్రారంభించాయి. లోక్సభ ఎన్నికల షెడ్యూల్ సాకుగా చూపి గ్యారంటీలు అమలు చేయకుండా తప్పించుకోవాలని రేవంత్ సర్కార్ చూస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ మరో రెండు గ్యారంటీల అమలుకు కసరత్తు మొదలు పెట్టింది. ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, రూ.500లకే ఎల్పీజీ సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈమేరకు ఈ రెండు పథకాలను ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభించాలని సీఎం రేవంత్రెడ్డి నిర్ణయించారు. అయితే ఇక్కడే ప్రభుత్వం ట్విస్టు ఇచ్చింది. ఈ రెండు హామీలకు రేషన్ కార్డు తప్పనిసరి చేసింది. రేషన్కార్డు ఉన్నవారికి మాత్రమే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ అందిస్తామని ప్రకటించింది. తర్వాత అమలు చేసే పథకాలకు కూడా రేషన్ కార్డు తప్పనిసరి చేస్తారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి, పింఛన్, విద్యార్థులకు రుణ భరోసా కార్డులు, విద్యార్థినులకు స్కూటీలు తదితర పథకాలకు కూడా రేషన్ కార్డు ప్రమాణికంగా తీసుకుంటారని అధికారులే చెబుతున్నారు. అసలు కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా పథకాలు అమలు చేయడంతో దాదాపుగా 20 లక్షల మంది నష్టపోతున్నారు. అర్హత ఉన్నా రేషన్ కార్డు లేని కారణంగానే వీరు పథకాలకు దూరం అవుతున్నట్లు అధికారులే పేర్కొంటున్నారు. అభయహస్తం దరఖాస్తుల్లో రేషన్ కార్డు కోసమే 20 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో మొదట రేవంత్ సర్కార్ రేషన్ కార్డులు ఇవ్వాలని పేదలు డిమాండ్ చేస్తున్నారు. రేషన్ కార్డులు జారీ చేయకుండా అన్ని పథకాలకు రేషన్ కార్డును ప్రమాణికంగా పెట్టడంపై మండిపడుతున్నారు.

## నేను రాజీనామా చేయలేదు

రాజీనామా చేయలేదు. నేనో యోధుడిని. ఈ బడ్జెట్ సెషన్లో కచ్చితంగా మా బలాన్ని నిరూపించుకుంటాం. ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది"


**సుఖ్వీందర్ సింగ్ సుఖు, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి**

ఇప్పటికే ఇద్దరు కాంగ్రెస్ సీనియర్ నేతలు హిమాచల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాల్ని పరిశీలిస్తున్నారు. డీకే శివ కుమార్తో పాటు భూపీందర్ సింగ్ హుడాని పరిశీలకులుగా హైకమాండ్ నియమించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులను ఆరా తీస్తున్నారు. రాజ్యసభ ఎన్నికల్లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు బీజేపీ అభ్యర్థికి క్రాస్ ఓటింగ్ వేశారు. ఇదే అక్కడి రాజకీయాల్ని ఒక్కసారిగా మలుపు తిప్పింది. దాదాపు ఏడాది క్రితంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కుప్ప కూల్చేందుకు కుట్ర జరుగుతోందని ఆ పార్టీ తీవ్రంగా ఆరోపిస్తోంది. కాంగ్రెస్పై ప్రజల్లో నమ్మకం లేదని, అందుకే రాజ్యసభ ఎన్నికల్లో తమ అభ్యర్థిని గెలిపించారని చెబుతోంది బీజేపీ. ఇక క్రాస్ ఓటింగ్కి పాల్పడిన వాళ్లంతా బీజేపీలో చేరుతున్నారన్న వాదనలు ఇప్పటికే వినిపిస్తున్నాయి. ఓ ఎమ్మెల్యే రవి ఠాకూర్ని మీడియా ప్రశ్నించింది. ఏ పార్టీలోకి వెళ్తారని అని అడగ్గా..బీజేపీ అని చాలా గట్టిగా సమాధానమిచ్చారు. ఫలితంగా మిగతా ఎమ్మెల్యేలూ ఇదే విధంగా బీజేపీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజ్యసభ ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తామని భావించిన కాంగ్రెస్కి షాక్ తగిలింది. కాంగ్రెస్ తరపున అభిషేక్ మను సింఘ్వీ పోటీ చేయగా.. బీజేపీ తరపున హర్ష్ మహాజన్ బరిలోకి దిగి విజయం సాధించారు. ఇద్దరికీ 34 ఓట్లు వచ్చాయి. ఆ తరవాతే కాంగ్రెస్కి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు బీజేపీ అభ్యర్థికి మద్దతునిచ్చారు. అలా హర్ష్ మహాజన్ విజయం సాధించారు.

# మేడిగడ్డ.. బొందల గడ్డ...

## భాష మార్చుకోకపోతే ప్రజలు చీదరిస్తారు!

**తెలంగాణ రాష్ట్రంలో తాజాగా ప్రతిపక్ష పార్టీలో కూర్చున్న టిఆర్ఎస్ పార్టీ మేడిగడ్డ పర్యటనకు శ్రీకారం చుడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం దానికి గట్టి కౌంటర్లు ఇస్తోంది. ఏం పీకనికి పోతావు అంటూ మేము అంటున్నది కాదు గతంలో ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న కేసీఆర్ అన్న మాటలను వల్లిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం... ఇంతకీ ప్రతిపక్షంలో కూర్చున్న కేసీఆర్ అనుచర గణం ప్రజలకు ఏ ఉద్దేశాన్ని నూరిపోయడానికి శ్రీకారం చుడుతోంది... ఇదే విషయంపై 'జయభేరి' అందిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణ...**



గతంలో కేసీఆర్ ఓడిపోయిన తర్వాత నల్లగొండ సభలో ఘాటు ఘాటు పదాలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నూటికి ఏది వస్తే అది మాట్లాడుతూ మేడిగడ్డ... బొందల గడ్డ అని సంబోధించిన ఆ మాటలను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తిరిగి వర్ణిస్తోంది... ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నల్లగొండ సభలో తన హిస్టారీతిగా మాట్లాడిన మాటలను ఇంకా ఆహంకారం దొరపెత్తనం పోలేదు అన్న వాదనని కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తుంది..

మేడిగడ్డకు ఎందుకు పోతున్నారు ఏం పీకానికి పోతున్నారు అనే మాటలను తిరిగి కౌంటర్ ఇస్తూ కాంగ్రెస్ పార్టీ నువ్వేం పీకానికి నల్గొండకు పోయినావు అనే మాటలను కూడా గట్టిగా కౌంటరు ఇస్తోంది... నిజానికి కెసిఆర్ ని కావాలనే ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెడితే కనీసం ప్రజలపై మమకారం ప్రేమ ప్రజలకు సేవ చేసే ఒక నాయకుడిగా ఇంకా కేసీఆర్ మాట్లాడకపోవడం చాలా విచారకరం.. నిజానికి కేటీఆర్ రాజకీయ జీవితం చిన్నది అయినా సీఎం రేవంత్ రెడ్డి పై విరుచుకు పడడం రాజకీయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఎవరు జీర్ణించుకోలేకపోతున్నారు... కేటీఆర్ చేయాల్సిన పని ముందు మీ బావ హరీష్ రావును అడిగి నేర్చుకో ముందు మీ అయ్య మాటలను సరి చేయడం నేర్చుకో నీకు రాజకీయం తెలియకపోతే మీ బావ హరీష్ రావు దగ్గర రాజకీయం నేర్చుకో అంటూ గట్టిగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి...

నిజానికి కేటీఆర్ కి రాజకీయ అనుభవం అంతగా లేకపోయినా మాటలు మాంత్రికుడిగా తండ్రి వారసత్వాన్ని పునికిపించుకొని అనతి కాలంలోనే ప్రజాదరణను పొందుకున్నాడు... ఐటి మినిస్టర్ గా మంచి పేరు తెచ్చుకున్న అంతే అవినీతి ఆరోపణలను గట్టిగానే మూట కట్టుకున్నారు... కల్వకుంట్ల కుటుంబంలో కవిత కేటీఆర్ అల్లుడు హరీష్ రావు అందరికీ పెద్దదిక్కుగా కెసిఆర్ ముందుండి కథను నడిపించి తెలంగాణ సంపదను కొల్లగొట్టారని ఆరోపణలతో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మూడు నెల క్రితమే తీర్పించి ఆ పార్టీని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు... ఆ అక్కస్ ను ఆ ఓటమిని మింగుడు పడలేక నల్గొండ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలు ఇప్పుడు మేడిగడ్డ ప్రాజెక్టుకి తెరాస నేతలు పయనమై వెళ్లడం కాంగ్రెస్ పార్టీ గట్టిగా కౌంటర్లు ఇస్తుంది.. ఎట్లు చూసినా గత పది సంవత్సరాలుగా ప్రభుత్వంలో తెరాస పార్టీ చేసిన వ్యవస్థీకృత అపరాధ భావమే ఇప్పుడు అవినీతి అక్రమాలు ఆరోపణలతో ఆ పార్టీని కుదిపేస్తున్న ఇంకోవైపు జన ఘర్షణకు పిలుపునిస్తూ పోరాటానికి మరో తెర లేపుతామంటూ తెరాస నాయకులు చేస్తున్న ఆరాటం అంతా కాదు...

**ప్రతిపక్షంలో కూర్చున్న తెరాస పార్టీ నాయకులు అధినేత నిండు శాసనసభలో కేసీఆర్ రాకపోవడం ఆ పార్టీ నేతలు అరకురగా మాట్లాడుతుండడం ప్రతి విషయాన్ని దాటవేస్తూ గత కాంగ్రెస్ ప్రభుత్వ చరిత్ర పునాదులను వక్రీకరిస్తూ నిండు శాసనసభలో 10 ఏళ్ల అవినీతి ఆక్రమాలు వాటి గురించి నీ మాట్లాడకపోవడం జనాలందరూ ఇప్పటికే చూసి అసహ్యంచుకుంటున్న అవేవీ పట్టనట్టు తెరాస నాయకులు ఏదో ఒక ఉద్యమానికి చేరలేపుతున్నారు... తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెరాస పార్టీ అధికారంలో ఉండి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేసిన ఐదు సంవత్సరాల తరువాత ఉద్యమాలు ఎందుకు అంటూ ఇందిర పార్కు దగ్గర స్థలాన్ని ఖాళీ చేయించిన ఘనత కేసిఆర్ కు చెందిన దే కదా!?**

**అనేక ఉద్యోగ సంఘాలు కుల సంఘాలను తిట్టి మరి పంపించిన దాఖలాలు కేసీఆర్ అప్పుడే మరిచిపోయాడా... పది సంవత్సరాలుగా కేసీఆర్ పాలనను ఎంతమంది ఆరోపణలు చేసిన అవినీతి అక్రమాలు చేసిన పదేళ్ల వరకు తెలంగాణ ప్రజలు అవకాశం ఇచ్చి కెసిఆర్ ను పెద్దదిక్కుగా భావించి తెలంగాణకు న్యాయం చేయమని కట్టబెడితే తెలంగాణ సంపదను ఆంధ్రావాళ్లు కొల్లగొట్టిన దానికంటే అయినోడు ఇంటివాడే సంపదను కొల్లగొట్టి సహజ సంపదలను పూర్తిగా అవినీతిమయం చేస్తూ కూడబెట్టిన సొమ్ము దేనికి ఉపయోగపడుతుందో తెలియక ఎడాపెడ ఎన్నికల్లో ఖర్చుపెట్టిన ఓటమినే చవిచూసిన కేసిఆర్ కి ఇప్పుడు కొత్తగా చలో మేడిగడ్డ అనే ఉద్యమానికి శ్రీకారం చుట్టిన కేటీఆర్ కు అంతగా తెలియకపోవచ్చునా... అంటూ జనాలు ముక్కున వేలేసుకుంటున్నారు.**

ఒక్కసారి కేటీఆర్ తన తండ్రి మాటలను నెమరు వేసుకుంటూ ఇప్పుడు ఆయన తండ్రి వారసత్వాన్ని పునికపుచ్చుకునే విధంగా మేడిగడ్డకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మేడిగడ్డలో ఏం జరగబోతోంది ప్రభుత్వం ఏం అక్రమాలను బయట పెట్టబోతోంది అనే విషయాన్ని పక్కదారి మళ్లించేందుకే తెరాస నాయకులు చేస్తున్న ఆర్భాటమంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు గట్టిగా కౌంటర్లు ఇస్తున్న తెరాస నాయకులకు ఎందుకు కనువిప్పు కలగడం లేదన్నది తెలంగాణ ప్రజల ఆరోపణ...

ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆంధ్ర నుంచి తెలంగాణ విడిపోయిన తరువాత ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ యాసను భాషను ముందు పెట్టి రాష్ట్రం సాధించుకున్న కేసీఆర్ నాయకుడే మళ్ళీ తెలంగాణ భాషను వక్రస్తూ డిక్షనరీలో లేని మాటలను తిడుతూ సన్నాసి దున్నపోతు వెధవ ఏం పీకుతారో పీక్కోండి అనే మాటలను ఆయన స్థాయికి అనే మాటలు కావు.. ఒక మాటలో చెప్పాలంటే తెలంగాణ భాష సంస్కృతి సాంప్రదాయాలను గత పదివేల కేసీఆర్ పాలనలో పూర్తిగా భ్రష్టు పట్టించపేసిన ఘనత కూడా కేసీఆర్కే చెందుతుంది... మొత్తానికి మేడిగడ్డ ప్రాజెక్టు పరిశీలన కోసం వెళుతున్న ప్రభుత్వానికి తెరాస నాయకులు చలో మేడిగడ్డ ఇస్తున్న పిలుపుకు ఎటు పొంతన లేకుండా రాజకీయ దుమారం రేగుతోంది... చూద్దాం రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కేసీఆర్ మాటలను నమ్మి పార్లమెంటులో తెరాస నాయకులకు అధికారం కట్టబెడతారా లేదంటే రాష్ట్రంలో విజయాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీని తిరిగి పార్లమెంటులో కూర్చోబెట్టుకుంటారా అది తెలంగాణ ప్రజల ఆలోచనలకే వదిలేయాలి.. ఏది ఏమైనా ప్రజాస్వామ్యంలో ప్రదీప్ ఏది ఏమైనా ప్రజాస్వామ్యంలో ప్రజా అభిప్రాయానికి గౌరవం ఉంటుంది కాబట్టి ప్రజలే నిర్ణయితలు కాబట్టి వారి విజ్ఞతకే వదిలేయాలి.... చలో మేడిగడ్డ తెరాస నాయకుల గౌరవాన్ని కాపాడుతుందా లేదంటే ఉన్న ఇజ్జత్ పోగొట్టుకుంటుందా అనేది కాలమే నిర్ణయించాలి...




**... కడారి శ్రీనివాస్**
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత

## గులాబీ వర్సెస్ కాంగ్రెస్

డాక్యుమెంట్లు ముందు పెట్టి కాంగ్రెస్ ఆరోపణలు చేస్తోంది. కాళేశ్వరంపై కాగ్ ఇచ్చిన రిపోర్ట్ .. బీఆర్ఎస్ నేతలకు మరింత ఇబ్బందికరం. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ లో 63 వేల 352 కోట్లు చూపెట్టగా.. లక్షా 6 వేల కోట్లకు అంచనా వ్యయం పెంచినట్లు కాగ్ తన నివేదికలో స్పష్టం చేసింది. ఇదే సమయంలో మొత్తం ప్రాజెక్టు పూర్తయ్యే వరకు లక్షా 47 వేల 427 కోట్లు ఖర్చు అవుతుందని స్పష్టం చేసింది కాగ్. కాళేశ్వరం కోసం తెచ్చిన రుణాలలో ప్రతి ఏటా 14 వేల 462 కోట్లు రుణాల చెల్లించాలని కాగ్ నివేదికలో చెప్పింది. వసరం లేకున్న 3 టీఎంసీలకు ప్రతిపాదన పెంచారని చెప్పింది. దింతో 28 వేల 151 కోట్ల అదనపు వ్యయం ఏర్పడ్డదని తెలిపింది. కాళేశ్వరం నిర్వహణకు 10 వేల కోట్లు పడుతోందని తెలిపింది. ఆర్థికంగా కూడా ఏ మాత్రం లాభదాయకం కాదని.. రాష్ట్రం మొత్తానికి అవసరమైన కరెంట్ వాడాలని కూడా స్పష్టం చేసింది. కరెంట్ బిల్లులకు అయ్యే ఖర్చు కూడా వెనక్కి రాదని తెలిపింది. ఇది.. బీఆర్ఎస్ నేతల వైఫల్యాన్ని బయటపెట్టేదిలానే ఉంది. కాళేశ్వరం అంశాన్ని ఎంత కాలం లైవ్లో ఉంచితే తమకు అంత మేలని.. తెలంగాణను ఎలా దోచుకున్నారని అందరికీ ఎప్పటికప్పుడు గుర్తు చేసినట్లు అవుతుందని కాంగ్రెస్ నేతలంటున్నారు. కాళేశ్వరం విషయంలో మేడిగడ్డ లాంటి వైఫల్యం కళ్ల ముందే ఉన్నప్పుడు బీఆర్ఎస్ మరింత భిన్నమైన వ్యూహాన్ని పాటించాల్సి ఉంది. ఆ అంశాన్ని మరుగున పడేలా చేయాల్సిల ఉంది. కేటీఆర్ వ్యూహం ఏమిటో కానీ.. బీఆర్ఎస్ నేతలకు కూడా మేడిగడ్డ అంశాన్ని లైవ్లో ఉంచి సాధించుకునేదేమిటన్న సందేహం వ్యక్తమవుతోంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే మేడిగడ్డ ఒక్కటే కాదనేది కేటీఆర్ వాదన. ఈ విషయం పై ప్రజలకు అవగాహన కల్పించాలనుకుంటున్నారు. కాళేశ్వరం అంటే ఒక మేడిగడ్డ మాత్రమే కాదని.. 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్ లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలో మీటర్ల మేర కాలువలు, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీళ్ల ఎత్తిపోత, 240 టీఎంసీల వినియోగం.. ఇలా అన్నింటి సమహారమే కాళేశ్వరం అని కేటీఆర్ వాదన. అందుకే అన్నీ చూపిస్తామంటున్నారు. ఎన్ని చూపించినా.. వాటి వల్ల కలిగిన ప్రయోజనం పై చర్చను కాంగ్రెస్ పెడుతుంది. ప్రతీ సారి మేడిగడ్డ పగుళ్ల అంశాన్ని హైలెట్ చేస్తుంది. ఎలా చూసినా కళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రజల్లో చర్చ పెట్టుకోవడం తెలివైన రాజకీయం ఉండదన్న వాదన సహజంగానే రాజకీయవర్గాల్లో ఉంది. అయితే కేటీఆర్ అదే కాళేశ్వరం తమకు ప్లస్ అవుతుందని అనుకుంటున్నారు. కానీ.. మేడిగడ్డ కుంగుబాటు జరగకపోతే ఆయన ప్రయత్నాల్లో కాస్త ఫలితం కనిపించేదమో కానీ ఇప్పుడు అలాంటి అవకాశం లేదన్న వాదన వినిపిస్తోంది. మార్చి ఒకటో తేదీన మరోసారి కాళేశ్వరం వ్యవహారంలో అవకతవకలు.. మేడిగడ్డ కుంగుబాటు.. అవినీతి.. అన్నీ మరోసారి చర్చకు రానున్నాయి. దీని వల్ల తమకే మేలు జరుగుతుందని కేటీఆర్ అనుకున్నట్లుగా జరిగితే బీఆర్ఎస్కు ఎన్నికల్లో మేలు జరుగుతుంది. రివర్స్ అయితే మరింత మైనస్ అయ్యే అవకాశం ఉంది.

## తెలంగాణకు మోడీ

ప్రధాని మోదీ పర్యటించనున్నారు. లోక్సభ ఎన్నికల వేళ మోదీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అంతేకాకుండా, మోదీ కొన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా పాల్గొనడానికి వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా నాందేడ్ అఖోలా నేషనల్ హైవేని మోదీ జాతికి అంకితం చేసే అవకాశం ఉంది. అనంతరం సంగారెడ్డిలో జరిగే బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొననున్నట్టు సమాచారం. మరోవైపు మార్చి 4న తెలంగాణలో జరగాల్సిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన రద్దు అయింది. మార్చి 4న ఉదయం పదిన్నర నుంచి 11 గంటల వరకు ఆదిలాబాద్లో కొన్ని కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంఖుస్థాపన చేస్తారు. మరికొన్ని ప్రాజెక్టులను ప్రారంభోత్సవం చేస్తారు. 11.15 గంటల నుంచి 12 గంటల వరకు ఆదిలాబాద్ లోనే బహిరంగ సమావేశంలో పాల్గొంటారు. అదే రోజు రాత్రికల్లా హైదరాబాద్ చేరుకొని హైదరాబాద్ రాజ్ భవన్లో బస చేస్తారు. ఈలోపు బీజేపీ నాయకులతో సమావేశాలు ఉంటాయి. మార్చి 5న సంగారెడ్డిలో పర్యటన ఉండనుంది.



ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లోని రాజ్ భవన్ నుంచి బయలుదేరి ఉదయం 10.45 నుంచి 11.15 వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం ఉదయం 11.30 నుంచి 12.15 వరకు సంగారెడ్డిలో బీజేపీ నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. దాంతో ప్రధాని పర్యటన తెలంగాణలో ముగుస్తుంది. అనంతరం ప్రధాని ఒడిషా వెళ్లనున్నట్లు తెలిసింది.


# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ గా సురేష్..?

**జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం :**

ఆల్ ఇండియా ట్రైబల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పేరును కాంగ్రెస్ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ధరవత్ సురేష్ నాయక్ గత 14 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పాల్గొని తెలంగాణ ఉద్యమంలో ఎన్ఎస్యుఐ విద్యార్థి విభాగంలో పనిచేసారు. తెలంగాణ ఉద్యమంలో అనేకసార్లు అరెస్ట్ అయి జైలుకు వెళ్లడం జరిగింది. అనంతరం యూత్ కాంగ్రెస్ లో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ పిలుపునిచ్చిన ముందుండి పోరాడిన సందర్భాలు చాలా ఉన్నాయి.

గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పాల్గొని గత ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు తెలియజేయడంలో ముందు భాగంలో ఉన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వాలు అనేకసార్లు నిర్బంధాలకు గురిచేసిన భయభ్రాంతులకు గురిచేసిన వాటి అన్నిటిని పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశారు. పార్టీ బలోపేతం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ కార్యక్రమాలు మొదలుపెట్టిన సురేష్ నాయక్ వాటిని తూచా తప్పకుండా పాటించారు. గత అసెంబ్లీ 2018 ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భానోతు హరిప్రియ గెలుపు కో... డి ఆరోజు వారి గెలుపులో కీలక పోషించారు. అదేవిధంగా 2023 డిసెంబర్ లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డారు.







సురేష్ నాయక్ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో మంచి పరిచయాలు ఉండటంతో అదిలాబాద్ నుండి అచ్చంపేట వరకు ప్రతి నియోజవర్గంలో ఆయనకు విద్యార్థి మిత్రులుతో పరిచయాలు ఉండడం అతనికి కలిసొచ్చిన అంశంగా అధిష్టానం ఆయనను పరిశీలిస్తుంది. సురేష్ నాయక్ నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన ఒక మధ్య తరగతి రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తిగా పేరు ఉండడం ఇతనికి అనుకులించే అంశమని టిపిసిసి లో ఒక ముఖ్యమైన కీలక నేత ఒకరు ఒక్కరు చెప్పినట్టు విశ్వాసినిమైన సమాచారం. ఒక పేద మధ్య తరగతి విద్యార్థి ఉద్యమ నాయకుడికి అవకాశం కల్పిస్తే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలించే అవకాశం.

సురేష్ నాయక్ 2023 శాసనసభ ఎన్నికల్లో ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగస్వామ్యం అవడంలో సురేష్ నాయక్ పాత్ర చాలా కీలకమని చెప్తారు అదేవిధంగా సురేష్ పేద ప్రజలకు కరోనా కష్టకాలంలో తన సొంత ఖర్చులతో అనేక సేవా కార్యక్రమాలు చేశారు. ఇలాంటి విద్యార్థి నాయకుడికి అవకాశం ఇస్తే పార్టీకి మరింత మేలు చేకూరుస్తుందని టిపిసిసి అభిప్రాయం వ్యక్తం చేస్తుంది.



## పౌల్ట్రీ ఫామ్ ను ప్రారంభించిన మండల అధ్యక్షులు

**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండలం నసర్లపల్లిలో రాసిక శివకృష్ణ, కాటమోని వెంకటేష్ నూతనంగా ఏర్పాటుచేసిన పౌల్ట్రీ ఫామ్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చింతపల్లి మండల ఉపాధ్యక్షులు ఉజ్జిని నరేంద్ర రావు, బిఆర్ఎస్ చింతపల్లి మండల ప్రచార కార్యదర్శి వింజమూరు రవి, తిరుమలాపురం మాజీ సర్పంచ్ రవి మరియు నసర్లపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి పరమేష్, సిరసనగండ్ల శ్రీను మరియు శెట్టిపల్లి చిరంజీవి బిక్కని సాయి, ఏరుకొండ మధు, నల్ల వెంకటరమణ, ఎలిమినేటి శేఖర్, పాలకూర రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు మంజురు చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ



**జయబేరి, కామారెడ్డి, ఫిబ్రవరి 28 :**

ప్రజా ప్రభుత్వం వచ్చి కనీసం మూడు నెలలు కాకముందే మన బంజపల్లి గ్రామానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ 10 లక్షల రోడ్డు ను ఇవ్వడం జరిగింది, వారికి మా బంజపల్లి గ్రామ ప్రజల తరపున ధన్యవాదములు తెలపడం జరిగింది. ఇందులో మండల అధ్యక్షుడు నౌశిలాల్ నాయక్, బంజపల్లి ఆధ్యకులు భూక్య సంజీవ్ కుమార్, సీనియర్ నాయకుడు భోజ్యానాయక్, కోటి నాయక్, శ్రీను నాయక్, శ్రీను నాయక్, అన్నతలాల్, ముని.రవి తదితరాలు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం



**జయబేరి, కామారెడ్డి, ఫిబ్రవరి 28:**

కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో రక్త హీనతతో చికిత్స పొందుతున్న కాచాపూర్ గ్రామానికి చెందిన బైండ్ల దేవమ్మ కు బి పాజిటివ్ రక్తం అత్య అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడంతో కామారెడ్డి కి చెందిన చాట్ల రవి కుమార్ గారి సహకారంతో వారికి కావలసిన బి పాజిటివ్ రక్తం సకాలంలో అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా రక్తదాతను జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భిక్నూర్ మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, శ్రీనివాస్ గౌడ్, బైండ్ల శ్రీధర్ లు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సైన్స్ మేళా కార్యక్రమం

- విజ్ఞానాన్ని పెంపొందించేందుకు సైన్స్ మేళాలు దోహదం చేస్తాయి - పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంతకుమారి



**జయభేరి, ఫిబ్రవరి 28:**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా తుంకుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తయారు చేసిన పలు రకాల సైన్స్ నమునాలు ప్రదర్శించి ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. విద్యార్థుల్లో మేధా సంపత్తిని పెంపొందించడానికి ఇలాంటి సైన్స్ మేళాలు ఎంతగానో దోహదం చేస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంతకుమారి తెలిపారు. విద్యార్థులు కూడా చదువుతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించే అంశాలపై దృష్టిసారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశం, తిరుమలేష్, మేరీ, నాగ శారద, వనజ శ్రీదేవి శైలజ మంజుల రజిని అమినాభి తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా సైన్స్ దినోత్సవం

**జయభేరి, మేడ్చల్ :**

వైజ్ఞానిక రంగంలో విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదుగాలని గీతా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గీతా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ రకాల ప్రయోగాలను ఆయన తిలకించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైన్స్ ఆవశ్యకతను గుర్తించి విద్యార్థులు వారి విద్యలో ఉన్నత స్థాయి ఎదగాలని సూచించారు. సైన్స్ ప్రయోగాలు చేసిన విద్యార్థులను ప్రోత్సాహిస్తూ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లూర్దు రత్న, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యగర్ ఉచిత విద్యుత్ పథకం

- హన్మకొండ పోస్టల్ సూపరింటెండెంట్ హనుమంత్ నాయక్



**జయభేరి, వరంగల్, ఫిబ్రవరి 28 :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యగర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని హన్మకొండ పోస్టల్ సూపరింటెండెంట్ హనుమంతునాయక్ పిలుపునిచ్చారు. అవసరమైతే సిబ్బందికి వివరాలు తెలియజేయాలని కోరారు. నెలకు 150 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందేందుకు 12కేవీ సోలార్ ఫ్యాన్ ఇంటిపై లేదా ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకోసం రూ. 30,000 సబ్సిడీ ఇస్తారు. అలాగే 150300 యూనిట్ల విద్యుత్ వినియోగిస్తే 23 కేవీ సోలార్ ఫ్యాన్ వేయాలని, దీనికి రూ.60 వేలు సబ్సిడీ ఉంటుందన్నారు. అలాగే 300 యూనిట్లకు మించి అవసరమైతే 3కేవీ, సోలార్ ఫ్యాన్ బర్డ్ ఏర్పాటు చేసుకోవాలని కోవా తెలిపారు. అవసరమైన వారు సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

## రిటైర్డ్ జడ్జినే మోసం చేసిన కేటుగాళ్లు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 28**

హైదరాబాద్ లో ఓ హైకోర్టు రిటైర్డ్ జడ్జి మోసపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి విరాళాల పేరుతో మోసం జరిగినట్లు తెలుస్తోంది. రాజకీయ పార్టీకి బాండ్ల ద్వారా విరాళం ఇవ్వడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు అని కేటుగాళ్లు సదరు జడ్జికి మాయమాటలు చెప్పి మోసం చేసినట్లు సమాచారం. ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డీ.ఎస్.ఆర్ వర్మ కుటుంబం వద్ద నుంచి నరేంద్ర, కసిరెడ్డి శరత్ రెడ్డి అనే వ్యక్తులు రెండున్నర కోట్లు వసూలు చేశారు. రెండేళ్లు గడిచినా బాండ్లకు సంబంధించిన రశీదులను కేటుగాళ్ళు ఇవ్వలేదు. బాండ్ల పేరుతో విరాళాలు చట్ట విరుద్ధం అంటూ ఇటీవల సుప్రీం కోర్టులో తీర్పు వచ్చిన సంగతి తెలిసిందే. అప్రమత్తం అయి రెండున్నర కోట్ల గురించి విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ వర్మ వాకబు చేశారు. దీంతో వారు సదరు పార్టీకి డబ్బులు చెల్లించకుండా సొంతానికి వాడుకున్నారని ఆయనకు తెలిసింది. వెంటనే తాను మోసపోయానని తెలుసుకొని ఆయన ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐపీసీ 406, 420 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## గ్రామాల్లో పడకేసిన అభివృద్ధి.. ప్రత్యేకాధికారుల పాలన

- కరువైన పర్యవేక్షణ... పట్టించుకోని కార్యదర్శి
- అధికారుల పనితీరుపై ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం



**జయభేరి, ఫిబ్రవరి 28 :**

గ్రామాల్లో సర్పంచ్ ల పదవి కాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన సాగుతోంది. అయితే అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రజల పాలిట శాపంగా పరిణమించింది. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం అలియబాద్ గ్రామంలోని ప్రధాన రహదారిపై మురుగునీరు ఏరులై పారుతుంది. దీంతో ఆ ప్రధాన రహదారి అంత దుర్గంధభరితంగా మారింది. స్థానికంగా గల మల్లన్న ఆలయం నుండి ప్రాథమిక పాఠశాల నుండి డ్రైనేజీ నీరు ఏరులై పారుతుందిని అటు పాఠశాల విద్యార్థులు, ఇటు స్థానిక ప్రజలు వాపోతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రహదారి దాట డానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో అయితే పరిస్థితి మరీ ఘోరంగా ఉంటుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నీరు రహదారులపై ఉండిపోవడంతో ఆ దుర్వాసన భరించలేక పోతున్నామని దుకాణదారులు, వ్యాపారస్తులు మండిపడుతున్నారు. ఈ సమస్యపై గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఎన్నో మార్లు విన్నవించామని , అయినా కూడా ఇప్పటి వరకు సమస్యను పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇక తమకు ఇప్పటి వరకు కూడా ప్రత్యేకాధికారి కూడా ఎవరో తెలియదని వెల్లడించారు. ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి తమ బాధను అర్థం చేసుకొని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియొజకవర్గం లొని మల్లాపూర్ డివిజన్ లో అభివృద్ధి పనులలో భాగముగా బుధవారం మల్లాపూర్ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి పలు పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి. నేహ్రూనగర్ బ్లాక్ నెంబర్ 1, 2, 3 లో సీసీ రోడ్ ఏర్పాటుకు రూ.120 లక్షలు, అశోక్ నగర్ లో డ్రైనేజ్ పైపు లైన్ వేయటానికి రూ.9.80 లక్షలు, గోఖుల్ నగర్ లో కమిట్టి హల్ పెండింగ్ పనులకు రూ.46.50 లక్షలు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధికి సంపుర్ణ సహాయసహకారాలు అందిస్తామని, అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లను, అధికారులను అదేశించారు, నిత్యం నియొజకవర్గ ప్రజలకు అందుపాటులో ఉండి సమస్యలను పరిస్కారం చూపేందుకు కృషి చేస్తామన్నారు.





ప్రభాత జయభేరి

# మార్చ్ 2న బీసీ, అణగారిన వర్గాల ఆత్మగౌరవ సదస్సు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 28 :**

మార్చ్ 2న హైద్రాబాద్లో బీసీ,అణగారిన వర్గాల ఆత్మగౌరవ సదస్సును నిర్వహిస్తున్నట్లు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ తెలిపారు.ప్రస్తుత రాజకీయాల్లో సామాజిక న్యాయం క్రమంగా కనుమరుగవుతున్నదనీ, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు ఆర్థికంగా బలంగా లేకపోవడంతో రాజకీయాల్లో అవకాశాలకు ఆమడ దూరంలో నెట్టివేయబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..సామాజిక న్యాయం వివిధ పార్టీల విధానాల్లో, మేనిఫెస్టోలలో ప్రచురితమవుతున్నా దానిని అమలు విషయంలో మాత్రం పార్టీలకు చిత్తశుద్ధి కరువవుతుందని పేర్కొన్నారు .. ఈ దరిమిలా బీసీ అణగారిన వర్గాల "ఆత్మగౌరవ సదస్సును" మార్చి 2వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా నిర్వహించనున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..సామాజిక మార్పు కోసం తెలంగాణ ప్రజలు ఎంచుకున్న ప్రభుత్వంలో సబ్బండ వర్గాలు ఏ విధమైన పరిపాలనను కోరుకుంటున్నాయో స్వయంగా తెలియజెప్పడానికి వివిధ రాజకీయ పార్టీల బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రతినిధులు, వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు, న్యాయ వ్యవస్థలోని ప్రముఖులు, జర్నలిస్టులు విద్యార్థి, ఉద్యమ ,కార్మిక మహిళా నాయకులు, వివిధ కులసంఘాల నాయకులు ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెలుబుచ్చనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ నాయకులు నేతృత్వం వహించనున్నారని దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

# త్వరలోనే అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:**

పదవులు, అదికారం శాశ్వతం కాదని, చేసిన పనులే చరిత్రలో నిలిచిపోతాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను క్రమంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఏది ఏమైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీలను కూడా నెరవేరుస్తామన్నారు. అలాగే త్వరలోనే అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ధరణిలో సవరణలు చేసి ఎలాంటి సమస్యలు లేకుండా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఆర్టీసీ బస్సు ఢీ.. ముగ్గురు మృతి

**జయభేరి, సూర్యాపేట, ఫిబ్రవరి 28:**

సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మోతేకు దగ్గరలో హైదరాబాద్విజయవాడ జాతీయ రహదారిపై మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలోని ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మరో తొమ్మిది మందికి గాయాలయ్యాయి.ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ప్రమాద సమయంలో ఆటోలో మొత్తం 12 మంది ఉన్నారని, వారంతా కూలీ పనుల కోసం వెళ్తుండగా ప్రమాదం బారినపడ్డారని పోలీసులు తెలిపారు.మునగాల మండలం రామ సముద్రానికి చెందిన కూలీలు మోతె మండలం బుర్కచర్లలో మిరప పనులకు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. క్షతగాత్రులు సూర్యాపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# కర్ణాటక అసెంబ్లీలో పాకిస్తాన్ జిందాబాద్ నినాదాలు



**జయభేరి, బెంగళూరు, ఫిబ్రవరి 28:**

రాజ్యసభ ఎన్నికల్లో కర్ణాటకలో కాంగ్రెస్ అభ్యర్థి సయ్యద్ నాజిర్ హుస్సేన్ గెలుపొందారు. ఆ సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. అయితే..ఈ వేడుకల్లో కొంత మంది పాకిస్థాన్కి అనుకూలంగా నినాదాలు చేశారని బీజేపీ తీవ్రంగా ఆరోపిస్తోంది. పాకిస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేసినట్టు బీజేపీ నేతలు ఆరోపించారు. ప్రస్తుతం దీనిపై రాజకీయ వేడి పెరిగంది. కాంగ్రెస్, బీజేపీ మధ్య వాగ్వాదం కొనసాగుతోంది. కర్ణాటక అసెంబ్లీ ప్రాంగణంలోనే ఇలాంటి నినాదాలు చేయడమేంటని ప్రశ్నించింది. ఇప్పటికే బెంగళూరు పోలీసులు ఈ కేసుని సుమోటోగా స్వీకరించింది. అయితే...ఈ వీడియోలో కాంగ్రెస్ జిందాబాద్, సిద్ధరామయ్య జిందాబాద్ నినాదాలు మాత్రమే వినిపించాయి. బీజేపీ మాత్రం పాకిస్థాన్ జిందాబాద్ నినాదాలే వినిపించాయని తేల్చి చెబుతోంది. దీనిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తోంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈ ఆరోపణలపై స్పందించారు. బీజేపీ ఆరోపిస్తున్నట్టుగా పాకిస్థాన్కి అనుకూలంగా ఎవరైనా నినాదాలు చేసుంటే...కచ్చితంగా వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. అంతే కాదు. ఈ ఆరోపణలపై Forensic Science Lab (FSL) విచారణ చేపట్టాలని ఆదేశించారు. కర్ణాటకలోని నాలుగు రాజ్యసభ సీట్లలో కాంగ్రెస్ మూడు గెలుచుకుంది. మరోటి క్రాస్ ఓటింగ్ ద్వారా బీజేపీ విజయం సాధించింది. ఇదే సమయంలో ఆ ఆరోపణల్ని ప్రభుత్వం కొట్టి పారేసింది. కాంగ్రెస్ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేసి అలజడి సృష్టించినందుకు బీజేపీ నేతలపై ఫిర్యాదు చేసింది. అటు కర్ణాటక డిప్యుటీ సీఎం డీకే శివకుమార్ కూడా తీవ్రంగా స్పందించారు. ఇదంతా బీజేపీ కుట్ర అని విమర్శించారు. ఇలాంటి అవాస్తవాలు ప్రచారం చేసే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. "ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్కి ఆ వాయిస్ రిపోర్ట్ పంపించాం. ఈ రిపోర్ట్ వచ్చిన తరవాతే దీనిపై ఓ స్పష్టత వస్తుంది. ఈ విచారణలో ఎవరైనా నిందితులు అని తేలితే కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటాం. కచ్చితంగా శిక్షిస్తాం" సిద్ధరామయ్య, కర్ణాటక ముఖ్యమంత్రి.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎప్పటికి పూర్తయ్యేనో..?

- పునాదులకే పరిమితమైన సమీకృత మార్కెట్ పనులు
- బిల్లుల పేరుతో పనులు ఆపేసిన కాంట్రాక్టర్
- ఇబ్బందుల్లో వ్యాపారులు రోడ్లపైనే విక్రయాలు

**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ పనులకు గ్రహణం పట్టింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి మల్లారెడ్డి చేతుమీదుగా ప్రారంభమైన మార్కెట్ పనులు రెండు సంవత్సరాలు గడుస్తున్నా నిర్మాణ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని 2022 ఫిబ్రవరి 28 న ప్రారంభమైన పనుకు ఇప్పటికి పూర్తి కాకపోవడంపై పలువురు విమర్శిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిరువ్యాపారులు రోడ్ల వెంటనే కూరగాయల, మాంసం, చేపలు విక్రయిస్తూ ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ జీవించే వారి సమస్యను అధిగమించేందుకు ఆధునాతన వసతులతో వెజ్ అండ్ నాన్వెజ్ మార్కెట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఒకే ఆవరణలో సమీకృత మార్కెట్ సముదాయాన్ని ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కానీ గుండ్లపోచంపల్లిలో ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ పనులు పునాదులకే పరిమితమయ్యాయి. మధ్యలోనే నిలిచిపోయిన మార్కెట్ పనుల వల్ల చిరు వ్యాపారులు ఆశలపై నీళ్లు చల్లినట్లయింది.





### మార్కెట్ పనులపై దృష్టి పెడతాం - కమిషనర్ రాములు



నిధుల కొరత వల్ల మధ్యలో నిచిపోయిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ పనులపై దృష్టి పెడతాం. గత ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన పనులు నిధుల కొరత వల్ల కంట్రాక్టర్ మధ్యలోనే పనులు నిలిపివేశారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో మళ్ళీ నిధులు మంజూరు చేస్తే మార్కెట్ పనులు మొదలు అవుతాయి. మధ్యలోనే నిలిచిన నిర్మాణ పనులు విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళతాం.

### నిధుల కొరతతో నిలిచిన పనులు

ప్రజలకు కూరగాయలు, మాంసాహారం ఒకే చోట అందుబాటులో ఉండే విధంగా గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చింది. అందులో భాగంగా 2022 సంవత్సరం ఫిబ్రవరిలో ఐ.వి.ఎస్.వి.ఎం అండ్ పట్టణ ప్రగతి కింద సుమారు రెండు కోట్ల నిధులతో గుండ్లపోచంపల్లిలో అత్యాధునిక వసతులతో మార్కెట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని భావించినప్పటికీ సదరు కాంట్రాక్టర్ నిధులు, బిల్లుల సమస్యలంటూ పనులు నిలిపివేశాడు. దీంతో సరైన స్థలం లేక వ్యాపారులు రోడ్లపైనే కూరగాయలు విక్రయిస్తుండగా, మున్సిపాలిటీ నుంచి కనీస సౌకర్యాలు కల్పించకపోగా తైబజార్ పేరుతో డబ్బు వసూలు చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# టిక్కెట్లు పక్కానేనా

**జయభేరి, మహబూబ్ నగర్, ఫిబ్రవరి 28:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మరికొన్ని నెలలో జరగనున్న..... పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. లోక్ సభ ఎన్నికల్లో కూడా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను రిపీట్ చేసేలా కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో మొత్తం 17 ఎంపీ సీట్లకు గాను 12 నుంచి 14 సీట్లు కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తోంది. అందుకు తగ్గట్టుగానే వ్యూహాలు రచిస్తోంది. సర్వేల ఆధారంగా విజయం సాధించే అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ అగ్ర నేతలు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు గానే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పోటీ చేసేందుకు ఆశావహులు నుంచి ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించిన సంగతి తెలిసిందే.ఇప్పటికే ఆశావహుల దరఖాస్తులను రాష్ట్రా నేతలు హై కమాండ్ కు పంపినట్లు సమాచారం.ఇదిలా ఉంటే రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి హోదాలో మొదటి సారి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ లో పర్యటించిన రేవంత్ రెడ్డి.....బహిరంగ సభ సాక్షిగా మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి.....కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్ రెడ్డి అని అయన ప్రకటించారు.ఇక మిగిలిన 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉండగా......బిఆర్ఎస్ పార్టీ నుంచి ఇటీవల కాంగ్రెస్ లో చేరిన నలుగురికి సీట్లు కన్ఫర్మ్ అయినట్లు సమాచారం. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి..... కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేతకు అదే స్థానం కేటాయిస్తారని ప్రచారం జరుగుతుంది.ఇక మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి సతీమణి,వికారాబాద్ జెడ్పీ ఛైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డికి చేవెళ్ల.....హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కు సికింద్రాబాద్ టికెట్....అలాగే సినీ నటుడు అల్లు అర్జున్ మేన మేమా కంచర్ల చంద్రశేఖర్ రెడ్డికి మల్కాజిగిరి టికెట్ ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతుంది.వీరితో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు జానారెడ్డికి నల్గొండ ఎంపీ టికెట్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి నిజమాబాద్, సురేష్ కుమార్ షెట్కర్ కు జహీరాబాద్ ఎంపి టికెట్లు కేటాయించినట్లు వార్తలు వస్తున్నాయి.

వీరి అభ్యర్థిత్వానికి పార్టీ హై కమాండ్ సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు.....త్వరలోనే అధికారిక ప్రకటన రానున్నట్లు పార్టీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది.వంశీ చంద్ రెడ్డికి ఇప్పటికే టికెట్ కన్ఫర్మ్ కాగా.....ఈ ఏడు స్థానాలకు కూడా దాదాపు అభ్యర్థులు ఖరారు అయినట్లే కనిపిస్తోంది.ఇక మిగిలిన 9 స్థానాల్లో బలమైన కాంగ్రెస్ అభ్యర్థుల కోసం కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తుంది.పట్నం దంపతులకు వికారాబాద్ జిల్లా రాజకీయాల్లో మంచి పట్టు ఉండడంతో పట్నం మహేందర్ రెడ్డి సతీమణి సునితకు చేవెళ్ల టికెట్ కేటాయించేందుకు నేతలు సిద్ధమయ్యారు. ఇటు వెంకటేష్ నేత పెద్దపెల్లో సిట్టింగ్ ఎంపీ కావడంతో ఆయనకు మరోసారి అదే స్థానం నుంచి అవకాశం కల్పించనున్నారు. ఇక దేశంలోనే పెద్ద నియోజకవర్గం అయిన మల్కాజిగిరి లో కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి ని బరిలో దింపితే అల్లు అర్జున్ సినీ గ్లామర్ మామ గెలుపుకు కలిసి వస్తుందని పార్టీ భావిస్తోంది.ఇటు బొంతు రామ్మోహన్ ఉద్యమకారుడు కావడం,గతంలో హైదరాబాద్ మేయర్ గా పని చేయడం,తన సతీమణి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి యాదవుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఉండడంతో ఆయనను సికింద్రాబాద్ నుంచి బరిలో దింపేందుకు పార్టీ యోచిస్తోంది.ఏది ఏమైనప్పటికీ బిఆర్ఎస్ నుంచి వలస వచ్చిన ఆ నలుగురికి టిక్కెట్లు కన్ఫర్మ్ అయినట్లే కనిపిస్తోంది.

# 11వేల పోస్టులతో మెగా డీఎస్సీ

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:**



తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి 'మెగా డీఎస్సీ' నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈ వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి 'మెగా డీఎస్సీ' నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. అన్ని అనుకూలిస్తే.. ఈ వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. మెగా డీఎస్సీ ద్వారా దాదాపు 11,060 పోస్టులు భర్తీ చేయనున్నట్లు సమాచారం. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా డీఎస్సీకి సంబంధించిన నివేదికను విద్యాశాఖ సిద్ధం చేసి సీఎం కార్యాలయానికి పంపింది. అక్కడి నుంచి అనుమతి రాగానే నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే డీఎస్సీ నిర్వహణపై సీఎం రేవంత్రెడ్డి ప్రకటన చేశారు. మెగా డీఎస్సీ ద్వారా టీచరు పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. టీచర్ల పదోన్నతులు, బదిలీల్లో ఇబ్బందులపై దృష్టిసారించాలని సీఎం సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు లేరనే సాకుతో మూసేసిన బడులను మళ్లీ తెరిపించాలని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నా.. బడి నడవాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీలో బడి ఉండాల్సిందేనని అన్నారు. బడి లేని కారణంగా విద్యార్థులు చదువులకు దూరం కావొద్దని, చదువుల కోసం వేరు గ్రామాలు, పట్టణాలకు పోయే పరిస్థితులు ఉండొద్దని పేర్కొన్నారు. ఇందుకోసం మెగా డీఎస్సీ వేయాలని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మన ఊరుమన బడి కార్యక్రమంలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం 5059 పోస్టులలో డీఎస్సీని విడుదల చేసిన సంగతి తెలిసిందే. విద్యాశాఖ జారీ చేసిన నోటిఫికేషన్లో స్కూల్ అసిస్టెంట్ 1739, పండిట్ పోస్టులు 611, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు 164, ఎస్జీటీ పోస్టులు 2,575 పోస్టులున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చెప్పిన ప్రకారం 13 వేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అయినా ప్రభుత్వం వారి ఆవేదనను పట్టించుకోకుండా నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్ష తేదీలను కూడా ప్రకటించింది. అయితే ఎన్నికల కారణంగా అది వాయిదా పడింది. అయితే ఆ సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు గత నోటిఫికేషన్ ను రద్దు చేసి, 11 వేల టీచర్ పోస్టులతో నాలుగైదు రోజుల్లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ నోటిఫికేషన్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం స్పెషల్ టీచర్లను రిక్రూట్ చేయనున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసింది. తుది ఫలితాలు వెల్లడికి అడ్డంకిగా మారిన కోర్టు కేసులు, ఇతర కారణాలను న్యాయ నిపుణులతో చర్చించి పరిష్కరించింది. పోలీస్, గురుకుల, స్టాఫ్ నర్స్ వంటి పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించింది. గ్రూప్1 కూడా హైకోర్టు తీర్పును అనుసరించి గత నోటిఫికేషన్ను రద్దు చేసి, ఎలాంటి కోర్టు కేసులు రాకుండా జాగ్రత్తలతో, పెంచిన పోస్టులతో కొత్త నోటిషికేషన్ జారీ చేసింది. కొత్త నోటిఫికేషన్ వివాదరహితంగా ఉన్నదని పోటీ పరీక్షల నిపుణులు చెబుతున్నారు. కాబట్టి నిరుద్యోగ అభ్యర్థులు ఎవరైనా కోర్టు కేసులతో మళ్లీ ప్రక్రియ ఆగుతుందనే ప్రచారాన్ని విశ్వసించవద్దని, చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

# విడిపోతున్న గులాబీ రేకులు

**జయభేరి, నిజామాబాద్, ఫిబ్రవరి 28 :**

నిజామాబాద్ జిల్లా ఆర్మూరు బీఆర్ఎస్ పార్టీకి బీటలు వారాయి. ఏకంగా 17 మంది కార్పొరేటర్లు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ చైర్పర్సన్ పండిత్ వినిత పవన్ తీరుపై తీవ్ర వ్యతిరేకంగా ఉన్న కార్పొరేటర్లు.. హస్తం తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత చైర్ పర్సన్కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం సైతం ప్రవేశపెట్టారు. అయితే అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచే చైర్పర్సన్ను మార్చాలని ఒక వర్గం కార్పొరేటర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే అప్పటి ఎమ్మెల్యే జీవన్రెడ్డి కార్పొరేటర్లను బుజ్జగిస్తూ ముందుకు వెళ్లారు. చైర్పర్సన్ తీరు వల్ల పార్టీకి నష్టం వస్తోందని, ఇంటి నెంబర్ల జారీలో, అభివృద్ధి కార్యక్రమాల్లో అవినీతికి పాల్పడుతున్నారని ముందునుంచీ ఆరోపణలు చేస్తున్నారు. కానీ బీఆర్ఎస్ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయింది.

ఇక ఇటీవల నిర్వహించిన అవిశ్వాస తీర్మానంలోనూ చైర్ పర్సన్ విశ్వాస పరీక్ష గెలిచి పీఠం కైవసం చేసుకున్నారు. కానీ తాజాగా మున్సిపల్ లోని 17 మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నుతో పాటు ఖందేష్ సంగీత శ్రీనివాస్, వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్, మేడిదాల సంగీత రవి గౌడ్, ఇట్టేడి నర్సారెడ్డి తదితరులు మొత్తం 17 మంది ఆ పార్టీకి రాజీనామా చేశారు.

# కొండెక్కిన కోడి...

**జయభేరి, ఖమ్మం, ఫిబ్రవరి 28 :**


చికెన్ ధర చుక్కల్లోకి ఎక్కి కూర్చుంది. వారంతో సంబంధం లేకుండా నోరూరినప్పుడల్లా చికెన్ షాపుకి పరుగులు తీసే మాంసాహార ప్రియులు ఇప్పుడు కాస్త వెనకడుగు వేయాల్సి వస్తోంది. జేబు తడిమి చూసుకుని ఒకింత ఆలోచించాల్సి వస్తోంది. ఓపక్క ఏపీలో బర్డ్ ఫ్లూ ప్రభావంతో కోళ్లు చనిపోతున్న పరిస్థితి నెలకొనగా తెలంగాణలో ఉత్పత్తి తగ్గిన నేపథ్యంలో చికెన్ ధరలు అమాంతం పెరిగాయి. గడిచిన కొద్ది రోజులుగా కోడి ధర అంతకంతకూ కొండెక్కుతోంది.

చికెన్ రేటు అమాంతం పెరగడంతో మాంసహార ప్రియులు గగ్గోలు పెడుతున్నారు. ఓ వైపు బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్, మరోవైపు కోళ్ల సరఫరా తగ్గడంతో ధరలు ఆల్ టైం రికార్డుకు చేరుకుంటున్నాయి. ఫలితంగా చికెన్ ధర తగ్గుముఖం పట్టే ప్రసక్తే లేకుండా పెరిగిపోతోంది. ఇక తప్పేదీలేదనుకున్న మాంసాహార ప్రియులు కొనుగోలు చేస్తుంటే కోడి ధరలు చూసి సామన్యుడు మాత్రం బెంబేలెత్తిపోతున్నాడు. చికెన్ తినే కోరికను వాయిదా వేసుకుంటున్నాడు. తాజాగా ఒక్క రోజులోనే చికెన్ ధరలు ఆల్ టైం రికార్డుకు చేరుకోవడం గమనార్హం.బుధ, గురు వారాల్లో రూ.150 నుంచి 200 ఉన్న కిలో లైవ్ కోడి.. ఆది, సోమ వారాల్లో అమాంతం పెరిగిపోయింది. కోళ్ల సరఫరా తగ్గడంతో వ్యాపారులు ధరలు పెంచేశారు. వినియోగ దారుల అవసరం మేరకు ఉత్పత్తి లేకపోవడంతో కోడి మాంసం ధరలు కొండెక్కాయి. ప్రస్తుతం స్కిన్ లెస్ చికెన్ కిలో రూ.300పైనే ఉంది.

స్కిన్ తో అయితే రూ.260 అమ్ముతున్నారు. ఇక బోన్ లెస్ చికెన్ రికార్డు స్థాయిలో కిలోకు రూ.500 కు పైగా అమ్ముతున్నారు. ఈ ధరల్లో ప్రాంతాల వారీగా హెచ్చుతగ్గులు కనిపించడం సర్వసాధారణంగా మారింది. కొన్ని చోట్ల వ్యాపారులు సిండికేట్ గా మారి ఇష్టారీతిన ధరలను నిర్ణయించేస్తున్నారు. ఓవైపు బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్, మరోవైపు ఎండల తీవ్రత ఎక్కువైతే చికెన్ ధరలు మరింత పెరుగుతాయని వ్యాపారులు చెబుతు న్నారు. ఆదివారం వస్తే చాలు గ్రేటర్ హైదరాబాద్ వాసులకు ముక్కలేకపోతే ముద్ద దిగదు. ఆదివారం సుమారు 12 లక్షల కిలోలు, మిగిలిన రోజుల్లో సుమారు 7 లక్షల వరకు చికెన్ విక్రయాలు ఇక్కడ జరుగుతుంటాయి. ఇదిలా ఉండగా తాజాగా ధరల పెరుగుదలతో విక్రయాలు తగ్గుముఖం పట్టాయని వ్యాపారులు చెబుతున్నారు. చికెన్ ధరలు అధికంగా ఉండటంతో మాంసం ప్రియులు చేపల వైపు మొగ్గు చూపుతున్నారు.





# పెళ్లి వార్తలపై స్పందించను

తన పెళ్లి గురించి సోషల్‌మీడియాలో వస్తున్న పుకార్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక తాప్సీ. మార్చి నెలా ఖరున రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వివాహం చేసుకోనుందని ప్రచారం జరుగుతున్నది. ఈ వార్తలపై తాప్సీ స్పందించింది. 'ఇలాంటి వార్తలను ఎందుకు ప్రచారం చేస్తారో అర్థం కాదు. నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వ్యవహారాలపై సోషల్‌మీడియా వేదికగా స్పందించడం నాకు ఇష్టం ఉండదు. అందుకే ఈ విషయంపై ఏం మాట్లాడదలచుకోలేదు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వార్తలపై స్పందించను' అంటూ సమాధానమిచ్చింది. దీంతో ఈ అమ్మడి పెళ్లి వార్తలకు చెక్ పడ్డట్లయింది. డెన్మార్క్‌కు చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోతో తాప్సీ గత కొన్నేళ్లుగా ప్రేమాయణాన్ని సాగిస్తున్నది. వీరిద్దరు కలిసి పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరైన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. పదేళ్ల నుంచి అతనితో ప్రేమలో ఉన్నట్లు తాప్సీ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అయితే పెళ్లి విషయంపై మాత్రం స్పందించడానికి అనేక సందర్భాల్లో నిరాకరించింది. ప్రస్తుతం తాప్సీ హిందీలో 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' చిత్రంలో నటిస్తున్నది.

# అద్భుత దృశ్యకావ్యంగా 'కన్నప్ప'

శ్రీకాళహస్తి స్థల పురాణం ఆధారంగా విష్ణు మంచు రూపొందిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ఆయన టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ సినిమాలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకుడు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇదివరకే న్యూజిలాండ్‌లోని సుందరమైన లొకేషన్లలో 90 రోజుల పాటు తొలి షెడ్యూల్ చిత్రీకరణ జరిగింది. తాజాగా చిత్ర బృందం రెండో షెడ్యూల్‌ను మొదలుపెట్టింది. ఈ సందర్భంగా మంచు విష్ణు సోషల్‌మీడియాలో ఓ వీడియోను షేర్ చేశారు. 'న్యూజిలాండ్, థాయ్‌లాండ్, భారత్‌కు చెందిన అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం పనిచేస్తున్నారు. ఈ రెండో షెడ్యూల్‌లో ప్రధాన తారాగణం పాల్గొనగా కీలక ఘట్టాలను తెరకెక్కిస్తాం. ఓ అద్భుత దృశ్యకావ్యంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాం' అని మంచు విష్ణు పేర్కొన్నారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఈ సినిమా తెరకెక్కుతున్నది.



# మూడు హిస్టారికల్ వెబ్ సిరీస్‌లతో వస్తున్న 'జై భోలో తెలంగాణ' దర్శకుడు

టాలీవుడ్ దర్శకుడు ఎన్. శంకర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. 'ఎన్‌కౌంటర్, 'శ్రీరాములయ్య', 'జయం మనదేరా', 'ఆయుధం', 'భద్రాచలం', జై భోలో తెలంగాణ' వంటి ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలను ప్రేక్షకులకు అందించి మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. అయితే చాలా రోజుల తర్వాత ఎన్.శంకర్ వెబ్ సిరీస్‌లతో రీ ఎంట్రీ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'ఎన్.శంకర్ టీవీ అండ్ ఫిల్మ్ స్టూడియో' బ్యానర్‌లో ఆయన నిర్మాతగా, దర్శకత్వ పర్యవేక్షణలో చారిత్రాత్మక కథాంశాలతో రూపొందనున్న మూడు వెబ్‌సీరీస్‌ల విశేషాలు గురించి ఎన్.శంకర్ తెలియజేశారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.



తెలంగాణ సాయిధ పోరాటంలో ప్రజలే సైనికులుగా యుద్ధం చేయాల్సి వచ్చిన పరిస్థితులు, భూస్వామ్య వ్యవస్థలో సామాన్యుల మీద జరిగిన దాడులు.. ప్రజలు, ముఖ్యంగా మహిళల ప్రతిఘటన మొదలుకుని, తెలంగాణ ప్రాంతం ఇండియన్ యూనియన్‌లో కలపబడటం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిన తరువాత జరిగిన పరిణామాలు, పాలకుల నిర్ణయాలు.. రాజకీయ, సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రజల తరపున ఉద్యమాలు, విప్లవపార్టీల భావజాలంతో పాటు, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన పోరాటాల కొనసాగింపుగా.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం, జరిగిన పోరాట నేపథ్యంలో జరిగిన ఎన్నో ఉద్యమాలు, వాటిలో జరిగిన ఆటుపోట్లు గురించి.. ప్రజల కోణంలో అర్థవంతంగా, చూపించాలనే సంకల్పంతో ఈ వెబ్‌సీరీస్‌కు శ్రీకారం చుడుతున్నాం. దీనికి సంబంధించిన షూటింగ్ పనులు అక్టోబర్ నుంచి మొదలవుతుంది. మహాత్మ జ్యోతీరావు పూలే అనుభవాలు, ఆయన జీవితంలో జరిగిన సంఘటనలు, సంఘర్షణలు (ఆయన బయోగ్రఫీ కాదు) పేదలకు, మహిళలకు విద్యను భోదించటం కోసం, తన సతీమణి సావిత్రిబాయి గారి ద్వారా తన సంకల్పానికి శ్రీకారం చుట్టి, ఆనాటి దురాచారాల పట్ల తిరుగుబాటు చేసిన క్రమంలో, ఆయన ఎదుర్కొన సమస్యలు, అవమానాలు, త్యాగాలు, ఆయన చేసిన భోదన కథాంశంగా రెండవ వెబ్ సిరీస్ తెరకెక్కనుంది. ఇది బాబా సాహెబ్ అంబేద్కర్ బయోగ్రఫీ కాదు. ఆయన ఈ దేశానికి , అట్టడుగు ప్రజలకు, అణగారిన వర్గాలకు ఇచ్చిన గొప్ప రాజ్యాంగ స్ఫూర్తిని, ఆయన వ్యక్తిగత జీవితంలో అనుభవించిన బాధలను, తన ధృడ సంకల్పం, వ్యక్తి నుండి వ్యవస్థగా తను మారడానికి మధ్య జరిగిని సంఘర్షణలు ఇతి వృత్తంగా మూడో వెబ్ సిరీస్ వర్క్ జరుగుతుంది.

మహాత్మ జ్యోతిరావు పూలేతో పాటు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌ల వెబ్ సిరీస్‌లు వారి బయోగ్రఫీలు కాదు. వారి జీవితాల్లో జరిగిన సంఘటనలు, ప్రజల పట్ల వాళ్లకున్న కమిట్‌మెంట్, సమాజంలో సమానతల కోసం వారు చేసిన నిజాయితీ పోరాటం, వారి నిజ జీవితంలో జరిగిన సంఘర్షణలు, అవమానాలు, గౌరవాలు, ఇలా అన్ని ఈ తరం వారికి తెలియజెప్పాలనే లక్ష్యంతో ఈ వెబ్‌సిరీస్‌లు చేస్తున్నాం. ఈ మూడు వెబ్‌సిరీస్‌లను కూడా పూర్తి ఆసక్తికరంగా వుండే విధంగా హిందీ, తెలుగు భాషల్లో నిర్మిస్తాం. మూడు సంవత్సరాల నుండి మా టీమ్‌తో కలిసి ఈ కథలపై వర్క్ చేస్తున్నాం. పూర్తి వివరాలతో త్వరలో మీ ముందుకు వస్తాం అని చెప్పుకొచ్చారు డైరెక్టర్ ఎన్. శంకర్.



# రాజుగారి అమ్మాయి ప్రేమాయణం

రవితేజ నున్నా, నేహ జురెల్ జంటగా నటిస్తున్న చిత్రం 'రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి'. సత్యరాజ్ దర్శకుడు. ముత్యాల రామదాసు, నున్నా కుమారి నిర్మించారు. బుధవారం ట్రైలర్‌ను ఆవిష్కరించారు. గ్రామీణ నేపథ్యంలో లవ్, కామెడీ, సస్పెన్స్ నేపథ్యంలో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. కథానాయిక హత్య నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు ఉత్కంఠగా అనిపించాయి. రాజుగారి అమ్మాయి ఎలా చనిపోయిందనే అంశం సస్పెన్స్‌ను మిగిల్చింది. దర్శకుడు మాట్లాడుతూ 'అందమైన గోదావరి పల్లెల నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమిది. కథలోని క్రైమ్ ఎలిమెంట్ ఆసక్తినిరేకెత్తిస్తుంది' అన్నారు. అన్ని కమర్షియల్ అంశాలతో ప్రేక్షకులు మెచ్చేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దామని, మార్చి 9న విడుదల చేస్తున్నామని నిర్మాతలు పేర్కొన్నారు. నాగినీడు, ప్రమోదిని, జబర్దస్త్ బాబీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మురళీకృష్ణవర్మ, సంగీతం: రోషన్ సాలూరి, దర్శకత్వం: సత్యరాజ్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com